ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 12.06.2026 సమయం:18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. సింగరేణిలో మెడికల్ బోర్డును అతి త్వరలో ప్రారంభించాల్సిందిగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు.

2. ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయితో జరిపిన కీలక సమావేశంలో సమ్మక్క, సారక్క బ్యారేజ్ నిర్మాణానికి మార్గం సుగమమైందని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

3. దేశ రాజకీయాల్లో విశ్వసనీయతపై అపనమ్మకం ఉన్నా, దాన్ని ఒక సవాలుగా స్వీకరించి బీజేపి విలువలతో కూడిన రాజకీయాన్ని చేస్తుందని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు.

4. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒంటరిగానే పోటీ చేస్తుందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.

**భట్టి విక్రమార్క**

సింగరేణిలో వివిధ కారణాలతో కొద్ది కాలంగా నిలిచిపోయిన మెడికల్ బోర్డును అతి త్వరలో ప్రారంభించాల్సిందిగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సింగరేణి యాజమాన్యాన్ని ఆదేశించారు. సింగరేణి కార్మికుల సంక్షేమం , వారి కుటుంబాల భవిష్యత్తును దృష్టిలో

ఉంచుకొని మెడికల్ బోర్డు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, నిష్పాక్షికంగా, వివాదరహితంగా నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల కాలం వరకు కారుణ్య నియామకాలు , డిపెండెంట్ ఉద్యోగాలకు అర్హత సాధించిన 335 మంది వారసులకు మంచిర్యాలలో రేపు జరిగే కార్యక్రమంలో ఉద్యోగ నియామక పత్రాలను అందజేస్తున్నట్టు భట్టి విక్రమార్క తెలియజేశారు.

పిటిసి, హైదరాబాద్

**భేటి**

ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయితో జరిపిన కీలక సమావేశంలో సమ్మక్క–సారక్క బ్యారేజ్ నిర్మాణానికి మార్గం సుగమమైందని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. అంతర్‌రాష్ట్ర సత్సంబంధాలతో ఈ ప్రాజెక్టు ఎన్‌ఓసీ సాధించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపగా , ఛత్తీస్‌గఢ్ సీఎం సానుకూలంగా స్పందించారని ఉత్తమ్ వెల్లడించారు. సర్వే ఖర్చుల కోసం తెలంగాణ ప్రభుత్వం 9 వేల 883 కోట్ల రూపాయలు విడుదల చేయడంతో పాటు ముంపు ప్రభావిత భూములకు చట్టబద్ధ పరిహారం చెల్లించేందుకు సిద్ధమైందని మంత్రి పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా 4 లక్షల 40 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగు తున్నాయి. రామప్ప–పాకాల లింక్ కాలువ ద్వారా అదనంగా 30 వేల ఎకరాలకు సాగునీరు , వందల గ్రామాలకు తాగునీరు అందుతుందని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

పిటిసి, హైదరాబాద్

**రాజ్ నాథ్ సింగ్**

దేశ రాజకీయాల్లో విశ్వసనీయతపై అపనమ్మకం ఉన్నా, దాన్ని ఒక సవాలుగా స్వీకరించి బీజేపి దేశంలో విలువలతో కూడిన రాజకీయాన్ని చేస్తుందని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు. సికింద్రాబాద్ లోని సిక్ విలేజ్ లో తెలంగాణ బీజేపి నిర్వహిస్తున్న మేధావుల సదస్సులో కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ తో పాటు కిషన్ రెడ్డి, రామచందర్ రావు, ఈటెల

రాజేందర్, తదితరులు పాల్గొన్నారు. రక్షణ రంగానికి నరేంద్రమోదీ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇచ్చి, దేశ రక్షణకు పెద్దపీట వేసిందని అన్నారు.

బైట్ ... రాజ్ నాథ్ సింగ్

హైదరాబాద్, పిటిసి

**కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్**

దుండిగల్‌లోని ఎయిర్ ఫోర్స్ అకాడమీలో రేపు కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్ జరు గుతుంది. వైమానిక దళ క్యాడెట్ల ప్రీ-కమిషనింగ్ శిక్షణ ముగింపు సందర్భంగా నిర్వహిస్తున్న ఈ వేడుకకు రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరవుతారు.

పిటిసి, హైదరాబాద్

**బండి సంజయ్**

కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం 12 ఏళ్ల పాలనను పూర్తి చేసుకున్న నేపథ్యంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఈరోజు కరీంనగర్ జిల్లా, రేకొండ గ్రామ ఉన్నత పాఠశాలను సందర్శించారు. "స్వచ్ఛ పాఠశాల" కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులతో కలిసి పాఠశాల ఆవరణలో "టిఫిన్ బ్రేక్" నిర్వహించారు. అక్కడికి వచ్చిన గ్రామస్తులు, కార్యకర్తలంతా తమ వెంట సద్ది తెచ్చుకుని రాగా బండి సంజయ్ సైతం స్వయంగా ఇంటి నుండి తెచ్చుకున్న టిఫిన్ క్యారియన్ ఓపెన్ చేసి వారితో కలిసి అల్పాహారం తిన్నారు. ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుంటూ శుభ్రంగా ఉంచడం మనందరి బాధ్యతని చెప్పారు.

పిటిసి, కరీంనగర్

**పొంగులేటి**

ప్రజా ప్రభుత్వంలో విద్యుత్ రంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈరోజు ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం 33/11

కేవీ సబ్ స్టేషన్‌లో 3 కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయనున్న 0.8 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ కు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

బైట్ ... పొంగులేటి

పిటిసి, ఖమ్మం

**జనగామ**

ప్రధానమంత్రి నరేంద్రమోడీ 12 ఏళ్ల పాలన , దేశ ప్రధానిగా సుదీర్ఘమైన రికార్డు నమోదు చేసుకున్న సందర్భంగా జనగామ జిల్లా కేంద్రానికి చెందిన న్యాయవాది కోట శంకర్ తన అభిప్రాయాన్ని ఆకాశవాణితో పంచుకున్నారు. ఆయన మాటల్లో...

బైట్: కోట శంకర్, న్యాయవాది

పిటిసి, జనగామ జిల్లా

**కేటీఆర్**

బీజేపీకి దగ్గరగా ఉన్న వారే మీనాక్షి నటరాజన్ వ్యవహారాన్ని బయటపెట్టారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు అన్నారు. మీడియాతో మాట్లాడుతూ రామారావు... వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒంటరిగానే పోటీ చేస్తుందని, తమకు ప్రధాన ప్రత్యర్థి బీజేపీనే నని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీసుకుంటున్న ప్రజావ్యతిరేక నిర్ణయాలు కాంగ్రెస్ పార్టీని మరో 20 ఏళ్లు అధికారంలోకి రాకుండా చేస్తాయని , భవిష్యత్తు ఎన్నికల్లో ఆ పార్టీ మూడో స్థానానికే పరిమితమవుతుందని అన్నారు. ఎయిర్‌పోర్ట్ మెట్రో రద్దు, హైడ్రా పేరిట వసూళ్లు , ఫ్యూచర్ సిటీ వైఫల్యాలపై ఆయన విమర్శించారు. త్వరలోనే కేసీఆర్ బస్సు యాత్ర ఉంటుందని , రెండు రాష్ట్రాల్లో నియోజకవర్గాల పునర్విభజనపై జులైలో బిల్లు వచ్చే అవకాశం ఉందని రామారావు పేర్కొన్నారు.

పిటిసి, హైదరాబాద్

**డీకే అరుణ**

రాబోయే రోజుల్లో తెలంగాణలో బిజెపి అధికారంలోకి వస్తుందని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ ధీమా వ్యక్తం చేశారు. నారాయణపేట జిల్లా , సామన్‌పల్లి గ్రామంలో MGNREGA

నిధులతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనం , సీసీ రోడ్డుతో పాటు పలు అభివృద్ధి పనులను ఆమె ప్రారంభించారు.

**పిటిసి, MBNR**

**దేవరకద్ర ఎమ్మెల్యే**

డ్రగ్స్ అక్రమ వినియోగం, బాల కార్మిక వ్యవస్థ , బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలని దేవరకద్ర శాసనసభ్యు డు మధుసూదన్ రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ నివారించేందుకు ఈగల్ విభాగాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

బైట్ ... మధుసూదన్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే

పిటిసి, వనపర్తి

**యోగ గురుజీ - బైట్**

అంతర్జాతీయ యోగా దినోత్సవం ఈనెల 21న నిర్వహిస్తున్న సందర్భంగా జనగామ పట్టణానికి చెందిన యోగా గురుజీ పానుగంటి శ్రీనివాస్ .. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు యోగ సాధన చేయాలని ఈరోజు ఆకాశవాణితో సూచించారు.

బైట్: పానుగంటి శ్రీనివాస్

పిటిసి, జనగామ

**అజహరుద్దీన్**

మొహర్రం-2026 ఏర్పాట్లపై మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజహరుద్దీన్ సచివాలయంలో ఈరోజు ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. చారిత్రాత్మక బీబీ-కా-ఆలం ఊరేగింపుతో పాటు ఇతర మొహర్రం కార్యక్రమాలను ప్రశాంతంగా , సజావుగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి ఆదేశించారు.

పిటిసి, హైదరాబాద్

**హరీశ్‌రావు**

కాంట్రాక్టర్ల బిల్లులు ఆపి రైతుబంధు నిధులు విడుదల చేయాలని బీఆర్ఎస్ నేత , మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. హుజూరాబాద్‌లో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ... గతంలో చంద్రశేఖరరావు కరోనా సమయంలోనూ రైతుబంధు ఇచ్చారని అన్నారు.

పిటిసి, సిద్దిపేట

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా , వీరభద్రపురం గ్రామ పరిధిలో ఉన్న తాలిపేరు ప్రాజెక్టు ఎడమ కాలువను జిల్లా కలెక్టర్ అంకిత్ ఈరోజు పరిశీలించారు. కాలువ పరిస్థితి , నీటి ప్రవాహం , ఆయకట్టు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

పిటిసి, భద్రాద్రి కొత్తగూడెం

**కచ్చ కాల్వ నిర్మాణ పనులు**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో 2 కోట్ల 60 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న కచ్చ కాల్వ నిర్మాణ పనులను భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి , ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యలు ఈరోజు ప్రారంభించారు.

**పిటిసి, యాదాద్రి భువనగిరి**

**మెదక్**

మెదక్ జిల్లా , నర్సాపూర్లోని బి.వి. రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో అంతర్జాతీయ 5వ ఐఈఈఈ వైర్లెస్ , యాంటెన్నా అండ్ మైక్రోవేవ్ సింపోజియం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ అంతరిక్ష మంత్రిత్వ శాఖకు చెందిన సాంకేతిక విభాగం డైరెక్టర్ రాజీవ్ జ్యోతి పాల్గొన్నారు.

పిటిసి, మెదక్

**TG ICET RESULTS 2026**

తెలంగాణ ఐసెట్ ఫలితాలు ఈరోజు విడుదలయ్యాయి. హైదరాబాద్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో చైర్మన్ బాలకిష్టారెడ్డి ఈ ఫలితాలను విడుదల చేశారు. అభ్యర్థులు తమ హాల్‌టికెట్ నంబర్‌ను ఎంటర్ చేసి ర్యాంక్ కార్డుని పొందొచ్చని ఉన్నతాధికారులు సూచించారు.

డెస్క్

**అథ్లెటిక్స్ ఛాంపియస్ షిప్-2026**

ఉస్మానియా యూనివర్సిటీలో నిన్న, ఇవాళ నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి సీనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్-2026 పోటీలలో వనపర్తి జిల్లా అథ్లెట్ కేతావత్ శంకర్ పురుషుల విభాగం జావెలిన్ త్రో లో వెండి పతకం సాధించారని వనపర్తి జిల్లా అథ్లెటిక్స్ సంఘం ప్రధాన కార్యదర్శి నందిమల్ల శ్రీకాంత్ తెలిపారు.

పిటిసి, వనపర్తి